Regd. No. H.NL 18

10 పేజీలు 75 పైసలు.

10-6-1983 శుక్రవారం

సుగుణా
SUGUNA
మోటార్లు, పంపులు
మోనోబ్లాకులు.
Phone: 5189 Res: 5152
M/s మూర్తి ఇంజినీరింగ్ కం.,
సుబేదారుపేటరోడ్డు, నెల్లూరు-1.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 54 సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 24

B. Ed.,
ఎంట్రన్స్ కోచింగ్ సెంటర్
B A. B Sc B Com. మూడవ
సంవత్సరం పరీక్షలు వ్రాసినవారు
కూడా అర్హులు
లక్ష్మీసరస్వతి ట్యుటోరియల్స్
కాపువీధి - నెల్లూరు
నాలు ఎంట్రాన్సిక్స్ బ్రక్కవీధిలో

## మధ్యాహ్న భోజనపథకం

# అధ్వాన్న భోజన పథకంగా తయారయింది!

అసెంబ్లీ ఎన్నికలకుముందు శ్రీ ఎన్. టి. రామారావు రాష్ట్రప్రజలకు చేసిన అనేక ఆకర్షణీయమైన వాగ్దానాలలో ఒకి

**హైదరాబాదు లేఖ**

పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టడం ఒకటి. పెరియకళం తమిళనాడు ఎన్నికల సందర్భంలో తమిళనాడులో ఈ పథకాన్ని ముందుగా ప్రవేశపెట్టారు. అది చూచిన ఎన్.టి.ఆర్ మనరాష్ట్రంలో కూడా ఆపథకాన్ని ప్రవేశపెడతానని చెప్పి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నంచేశారు. తన అధికార సంధ్యా సమయంలో కాంగ్రెస్ (ఐ) కూడా ఈ పథకాన్ని ప్రవేశ పెడితే తాను అన్నందుకేఅమలుచేస్తున్నా రని ఎన్ టి ఆర్ విమర్శించారు ఒకానొక సందర్భంలో ఏదో ఒక ఊరిలో పొరపా టున మధ్యాహ్న భోజనానికి సరఫరా చేసిన బియ్యంలో పురుగులువుంటే ఆ బియ్యాన్ని ఎన్నికల ప్రచార సభలో చూపించి కాంగ్రెసు (ఐ) ని అభాసుపాలు చేయాలని ఎన్ టి ఆర్ ప్రయత్నించాడు అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత తన మాటలకు చేతలకు అనేక పొంతన ఉండదనే విషయాన్ని ఎన్ టి ఆర్

—కొరవ 8వ పేజీలో



నెల్లూరులో జరిగిన రామానాయుడు జయంతిలో 'హిందు' సహాయ సంపాదకుడు మామిడిపూడి వట్టాభిరామ్‌ను సన్మానిస్తున్న కాసు బ్రహ్మానందరెడ్డి: సభను అధ్యక్షించిన జనార్దనరెడ్డి

(సభావిశేషాలు 2, 4 పేజీలో)

మార్కెట్లో పెరిగిపోతున్న
కల్తీ, నాణ్యత లేని
వీడాల్
ఆయిల్ ప్రవాహం
మీతోపాటు మాకూ
చీకాకు కలిగిస్తుంది.

# 'ఆయిల్ చేసే అల్లరిని అరికట్టండి'

కొంత కీటిక త్రీవేయడం
లేదా ఖాళీ డబ్బాలలో
వేరే ఆయిల్ నింపడం
చేస్తున్నారు.
సహజంగానే వీటిని
అసలు ధర కంటే తగ్గించి
అమ్ముతున్నారు

మా జాగ్రత్తలు :-
మీకు సలహాలు:-

వీడాల్ ఎందుకు వాడాలి?
కదిలే యంత్ర భాగాల మధ్య
ఉష్ణోగ్రత గించి, తేలికగా తిరగడానికి
మన్నికగా, సులభంగా కాలం విరి
ఎక్కువకాలం పెడకుండడానికి

వీడాల్
ఆయిల్ మించిన ఆయిల్ లేదు
కార్లు, ట్రాక్టర్లు, లారీలు
మోటారు, యంత్రాలు ...ఏదైనా
వీడాల్ ఆయిల్ "తోడు" వుంటే
కలకాలం మన్నికగా పనిచేస్తుంది.

మధ్యలో జరిగే మోసం!
మా ఉత్పాదక సంస్థ
ఎంతో సాంకేతిక పరిజ్ఞానంతో
ఆధునిక రసాయనాలతో
తయారు చేయు వీడాల్ ఆయిల్
మేమెంత జాగ్రత్త తీసుకొన్నా
కొందరు దగా వ్యాపారులు
కూడా ఉప్పు తీదా లు
మా డబ్బాలలో ఆయిల్

VEEDOL
OILS & GREASES

ఈ మోసాన్ని నివారించడానికి
మేమెన్నో జాగ్రత్తలు
తీసుకొంటున్నాము.
కానీ, మీ సహకారము కావాలి.
అందుకే మా సలహాలు కొన్ని-

1. కొద్ది హదవు కనం
వాణ్యతను వివరించకండి.
2. కంపెనీ డీలరును తప్ప
మరెవ్వరిని నమ్మకండి
3. ఖాళీ డబ్బా పారేసే ముందు
వీడాల్ అన్న పేరు తుడిచేయండి!
4. కల్తీ మీ దృష్టికి వస్తే
మా ఆయిల్ కంపెని డీలర్లకు
ఫిర్యాదు చేయండి

వీడాల్ ఫాడకంతో మీ జరికరాలు భద్రపరచుకోండి
—: అనుమతి పొందిన డీలర్ :—
వెస్సర్స్ గోపాల్ & కో.,
నెల్లూరు జిల్లా ఏకైక డీలర్లు
8, పాత పోస్టాఫీసు రోడ్డు, నెల్లూరు-3.
ఫోన్సు షాపు : 3031 నివాసం : 4 01

## హైదరాబాద్‌లో సినిమా పరిశ్రమపై ఎన్. టి. ఆర్. ధోరణి

# అందరూ హతాశులయ్యారు!

హైదరాబాద్‌లో తెలుగుచిత్ర పరిశ్రమను నెలకొల్పాలని నీలం సంజీవరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంనుంచి మొన్నమొన్నటి విజయభాస్కరరెడ్డిగారి వరకు ఎన్నో పథకాలు రూపొందించారు. విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఆర్నెల్లకాలంలోనే చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌కు తరలివెళ్తుందని ఆశించినవారు లేకపోలేదు.

ఈలోగా కాంగ్రెస్ ప్రభుత్వంపోయి తెలుగుదేశంప్రభుత్వంవచ్చింది! సూపర్ స్టార్ ఎన్. టి. ఆర్. ముఖ్యమంత్రి అయ్యారు కాబట్టి, సినిమా పరిశ్రమ సమస్యలన్నీ ఆయనకు తెలుసు కాబట్టి దానికి బ్రహ్మాండమైన యోగం ఉంటుందని తలపోసినవారూ లేకపోలేదు! అలాంటి వారంతా ఇప్పుడు హతాశులయ్యారు.

మే నెల 28 తేదిన ముఖ్యమంత్రిగా ఎన్.టి.ఆర్. మద్రాసువచ్చినప్పుడు ఫిలిం ఛేంబరువారు ఏనుగులొంతం సైజు పూలమాలతో ఆయన్ను ముంచెత్తి ఘనంగా సన్మానించారు. అయితే హైదరాబాద్‌లో చిత్రపరిశ్రమను గురించి ఆయన పల్లెత్తు మాట పలుకలేదు; ఇక్కడి సినిమా నిర్మాతలను కలుసుకోలేదు. ఆయన దోవన ఆయన ఆ రాత్రికే విజయవాడ మహాసభలకు వెళ్ళిపోయారు

ముఖ్యమంత్రిగా తొలిసారిగా వచ్చినప్పుడు సినిమాపెద్దలను కలిసి ఏంచేద్దాం అని సంప్రదించనైనా లేదని పరిశ్రమలోని కొందరు బాధపడ్డారు.

అసలు హైదరాబాదులో చలనచిత్ర పరిశ్రమ నెలకొల్పటానికి ఎన్.టి ఆర్. ఏమైనాచేస్తారా? అనేది సందేహం. ఎందుకంటే ఆయనకు నిర్మాతలపైన సదభిప్రాయంలేదు. తనకు లక్షలకు లక్షలు పారితోషికం ఇచ్చే నిర్మాతను ఆయన ఏనాడూ గౌరవించలేదు. తనకు ప్రజల్లో పలుకుబడి వుందికాబట్టి, తనను చిత్రాల్లోపెట్టుకొని నిర్మాతలు వ్యాపారం చేస్తున్నారనే ఆయన భావన. అలాంటి వ్యాపార మనస్తత్వంగల నిర్మాతలు ఎక్కడ లాభసాటిగా వుంటే అక్కడే వ్యాపారం చేసుకుంటారని ఆయన అభిప్రాయం. అలాంటివారిని ముక్కుపట్టి హైదరాబాదుకు ఎందుకు లాక్కెళ్ళాలి?

ఈసందర్భంలో ఎన్. టి. రామారావు మనస్తత్వాన్ని గురించి చెప్పుకోవలసిన అవసరం కొంతవుంది. ఆయన జన్మతః భోగభాగ్యాల్లో పుట్టిపెరగలేదు. కష్టించి ప్రతిభపైనా కూడబెట్టి ఇంతటివారయ్యారు. ఆయనకు ఇతరుల భావాలను అర్థంచేసుకుని గౌరవించే తత్వంకాదు. ఆయన దంతలావనుడే; తను చెప్పినట్లే అందరూ నడవాలి. అట్లాంటి వ్యక్తికి సినిమా నిర్మాతలపైన గౌరవం ఎట్లావుంటుంది? ప్రజాస్వామ్యంలో మెలిగినవ్యక్తిఅయితే పదిమందినీ కూడగట్టుకుని రాగల్గుతాడు

ఈ పరిస్థితుల్లో హైదరాబాద్‌లో చిత్ర పరిశ్రమాభివృద్ధికై కాంగ్రెసు ప్రభుత్వం చేసినంతా ఇద్ద దండగ,

### సాగరసంగమం

శంకరాభరణం, సీతాకోకచిలుక చిత్రాలను నిర్మించిన ఏడిద నాగేశ్వరరావు కె. విశ్వనాథ్ దర్శకత్వాన 'సాగరసంగమం' చిత్రాన్ని నిర్మించారు. విశ్వనాథ్‌కు ఇంకా 'శంకరాభరణం' ప్రభావం పోలేదని ఈచిత్రంచూస్తే తెలుస్తుంది. శంకరాభరణంపాత్రలలోనే ఈచిత్రాన్ని తీశారు 'శంకరాభరణం' లో సంగీతం ప్రధానపాత్ర వహిస్తే ఇందులో నాట్యం ప్రధానమైంది. అంతర్లీనంగావున్న భావాలు రెంటిలోనూ ఒక్కటే. ఏమైనా ఒకసారి చిత్రాన్ని చూడవచ్చు, కమలహాసన్ అద్భుత నటనకోసమైనా.

### కృష్ణ జన్మదినం

మే 31 తేదిన హీరో కృష్ణ జన్మదినం. ఆరోజు మధ్యాహ్నం పద్మాలయ ఆఫీసులో ముఖ్యులకు విందుభోజనం.

—కొరవ 8వ పేజీలో

### ★ కొలను బ్రహ్మానందరావు ★

## పద్మాలయా స్టూడియో పడగొడ్తారా

హైదరాబాద్‌లో కృష్ణ తలపెట్టిన పద్మాలయ స్టూడియో నిర్మాణం ఆగిపోయింది. అంతకుముందు కాంగ్రెసు ప్రభుత్వంవారు అనుమతించిన ప్లాను యిప్పుడు సరిగాలేదని నగర కార్పొరేషన్‌వారు పడగొట్టవలసిందిగా ఆదేశించారు. ఇది ఎంత అన్యాయమో ఆలోచించండి దీనికి కారణాలు అనేకరకాలుగా చెప్పుకుంటున్నారు; వాస్తవమేమిటో పద్మాలయావారే చెప్పాలి.

## ప్రశ్నలు-జవాబులు

**బి. శ్రీమన్నారాయణ** నెల్లూరు

అవార్డు చిత్రాలు ప్రేక్షకుల ఆదరణకు నోచుకోకపోవటానికి కారణం?

—సాధారణ ప్రేక్షకుని ఆకర్షించే లక్షణాలు ఆ చిత్రాల్లో ఉండవు.

కొన్నిచిత్రాలలో నటులు హీరోలయినా అందరికీ ఒకరిచేతనే ప్లేబాక్ పాడిస్తున్నారు దీనికి కారణం గాయకుడా, సంగీతదర్శకుడా, నిర్మాతా?

—అది నిర్మాతల ప్రభావమే!

**మోహన్** నెల్లూరు

'రెండుజెళ్లసీత'లో నటించిన రాజేష్ కృష్ణ కుమారుడా?

—కాదు.

**బి. యస్. మురళీకృష్ణ** నాయుడుపేట

జాతిపిత గాంధీజీ జీవితాన్ని ఒక విదేశీయుడు తెరకెక్కించి తొమ్మిది ఆస్కార్ అవార్డులు పొందారు. అది మన దర్శకులకు సిగ్గుచేటుకాదా?

—మన దర్శకులు సిగ్గుపడటందేనికి? సగర్వంగా ఆ చిత్రాన్ని ఒకటికి నాలుగుసార్లు చూస్తున్నారు. ఆ టెక్నిక్ ను అర్థం చేసుకోటానికి.

**ఎ. టి. కె. అనూరాధ** వాయుకుపాలెం

ఎక్కువగానే నటించగలశక్తి జయప్రదకుందా, శ్రీదేవికుందా?

—ఇద్దరూ ఇద్దరే.

**టి. శ్రీ కన్య** నెల్లూరు

నేను ప్రశ్న పంపినప్పుడే మీరు మాయమైపోతుంటారు మీరు మాంత్రికులా?

—నన్ను కట్టిపడేసేశక్తి మీ ప్రశ్నలో వుండాలికదా!

**సుబ్బారావు** నెల్లూరు

మోహన్‌బాబు బోయిన సుబ్బారావు మంచిస్నేహితులు కావచ్చు వారు తమ స్నేహాన్ని తమవద్దనే వుంచుకోవాలిగానీ, 'పల్లెటూరి పిడుగు' లాంటి సినిమాలతిని ప్రేక్షకుల గుండెల్లో అగ్గిపిడుగులు కురి

—కొరవ 8వ పేజీలో

## విప్లవచిత్రం 'విముక్తికోసం'

ఎండినగడ్డి వేగంగా అంటుకున్నట్లే కాలిపోయిన అమాయక గ్రామీణులజీవితాలన్నీ ఏకమై ప్రతిఘటిస్తే ఫలితాలెలా వుంటాయన్న కథాంశంతో 'విముక్తికోసం' చిత్రం రూపొందించబడింది.

వాస్తవికత ప్రతిబింబించాలనే ఉద్దేశ్యంతో విజయనగరం పరిసర మారుమూలగ్రామాల్లో చిత్రాన్ని నిర్మించారు

ప్రజాచిత్రప్రొడక్షన్స్ పతాకంపై వి. సురేందర్, ఎస్. లక్ష్మణరావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఉదయకుమార్ తొలిసారిగా దర్శకత్వం వహిస్తున్నారు.

సాయిచంద్, కాకరాల, చలపతిరావు, గరగ ప్రతాప్, వర్మ, జయమాల ప్రధానపాత్రధారులు. కథ మాటలు: నాగభూషణం స్క్రీన్‌ప్లే హరి, పాటలు వంగపండు ప్రసాదరావు. సంగీతం బి. గోపాలం నిర్వహించారు.





మహికో విత్తనాల విశిష్టతలు।

Quality Seed mahyco® Seed

మహారాష్ట్ర హైబ్రిడ్ సీడ్స్ కంపెనీ లిమిటెడ్





# S. S. C.

## తప్పిన విద్యార్థులకు

(BOTH MEDIA)

Sept. పరీక్షలకు క్లాసులు జూలై 20 నుండి

Estd : 1970 Phone : 4843

## *Raju Tutorials*

Opp. Fish Market, Big Bazaar

NELLORE - 502 001.

- స్కూలుకుపోవు 10వ తరగతి మరియు 7వ తరగతి విద్యార్థులకు క్లాసులు జూన్ 27 నుండి (రెండు మీడియంలు గలవు. స్కూలువేళలకు అనుకూలముగ)
- Inter ENGLISH ✱ Group classes పరీక్షా ఫలితాలు రాగానే ప్రారంభమగును.
- యే విద్యార్హత లేకపోయినా 14 సం. వయస్సు పూర్తిఅయి వున్నట్లయితే 10వ తరగతి, పరీక్షలు రాయవచ్చును.

—: వివరాలకు :—

M. S. RAJU, MA, (LITT) B.SC., Correspondent

K. P. RAJU Principal



## రూము బాయిస్ కావలెను

అత్యాధునికమైన 'హోటల్ సుందర్'లో పనిచేయుటకు నమ్మకమైన, పని చురుగ్గా చేయగలిగిన రూము బాయిస్ కావలెను

మేనేజ్‌మెంట్

హోటల్ సుందర్

ఆర్ టి సి బస్టాండు ప్రక్కన

నెల్లూరు ఫోను 6819



## కావలెను

మా షాపులో హెల్పర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన సైకిల్ త్రొక్కగలిగిన 28 సంవత్సరముల లోపు వయస్సు గల్గిన యువకులు కావలెను. విద్యార్హతలు లేకున్నా పర్వాలేదు.

వివరములకు

కాశ్మీర్ ప్యాలెస్

చిన్నబజారు-నెల్లూరు.



## Wanted

A receptionist or

HOTEL ANURAG

NELLORE

Contact between

8 & 4 p m.

HOTEL ANURAG



## సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ స్కూల్

(నెల్లూరు కలెక్టరేట్‌కు సమీపమున)

5వ తరగతి మొదలు S. S. C. వరకు ప్రభుత్వముచే నిర్వహించు పరీక్షలకు మా School ద్వారా హాజరై Certificate పొందవచ్చును.

అన్ని ప్రాంతాలవారికి పిల్లగమున్న స్కూలు భవనము, తక్కువ ఫీజులోనే వసతిలేకుండ 6-6-83నుండి అడ్మిషన్లు పిల్లపరిమితం, రిజర్వుచేసుకోండి

M SUJATHA, కరెస్పాండెంట్

M AROGYAM M A., ప్రిన్సిపాల్

(ఉపాధ్యాయుల కొరకు apply చేయండి)



## ఆర్యన్ ట్యుటోరియల్స్

(మలుమూడి బస్టాండువద్ద)

సింహపురి విద్యార్థులారా! మరువకండి. ఈ పట్టణములో గల అనేక విద్యాసంస్థలలో కొన్నిమాత్రమే ఉన్నత విద్యాప్రమాణములతో విద్యాబోధన గావించుచున్నవి.

గడచిన మూడేళ్ళలో అద్భుత ప్రగతిని సాధించి విద్యార్థిలోకానికి ఒక ఆశాకిరణం లా పెరుగడించిన ఏకైక ఆదర్శ విద్యాసంస్థ. "ఆర్యన్ ట్యుటోరియల్స్"

మీ లక్ష్యసాధనకై చేరండి. మా కళాశాల ఈ నెల 15 తేది నుండి తిరిగి పనిచేయును. 6 నుండి ఇంటర్ తరగతుల వరకు శిక్షణ గరుపబడును.

వివరములకు సంప్రదించండి :

Y. B. S Reddy M Sc.

Aryan Tutorials

12 918, సంతపేట-నెల్లూరు.


# •• ఉత్తరక్రియలు ••

## అనుమా రెడ్డి వెంకటరాఘవరెడ్డిగారు

గుండ్లపాళెం

29-5-83 తేది ఆదివారం రాత్రి స్వర్గస్తులైరి

వారి ఉత్తరక్రియలు

16-6-83 గురువారం నిలుపు

17-6-83 శుక్రవారం పండిరి

18-6-83 శనివారం ఎత్తురేపు

గుండ్లపాళెంలో మా స్వగృహమున జరుగును. అయన పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తూ-

అనుమా రెడ్డి కృష్ణమ్మ - భార్య

కుమారులు - కోడళ్ళు — కుమార్తెలు - అల్లుళ్ళు

మరియు

మనుమలు - మనుమరాండ్రు — మునిమనుమలు - మునిమనుమరాండ్రు



జనన : 1901 — మరణం : 198

Edited, Printed & Published by N. Sree Ramamurthy, at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (A. P.)